## ఎన్నికల సామాగ్రి శిక్షణకర దీపికలను పరిశీలించిన నోడల్ అధికారులు



2లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 27, మార్చి 2024


# వైభవంగా నృసింహుని కల్యాణం..



**సల్కనూర్ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 26:**

వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మిగతా 2లో..



### సీఎం రేవంత్‌ని కలిసిన

## ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):**

వనపర్తి పట్టణానికి చెందిన తెలంగాణ కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్, ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్ సోమవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డినీ  కలిసి పాత జ్ఞాపకాలు మిగతా 2లో..





### పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు

## దరఖాస్తులు ఆహ్వానం

- ఎస్సి అభ్యర్థులు మాత్రమే..
- ఈ నెల్ 28న స్పాట్ అడ్మిషన్లు

**నల్లగొండ (నేటి ఫోకస్‌న్యూస్)–మార్చి 26:**

గ్రూప్ 1,2,3,4 బ్యాంకింగ్, ఆర్.ఆర్.బి, యస్.యస్.సి రాష్ట్ర స్థాయి కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు ఫౌండేషన్ కోర్సు ద్వారా 3నెలల పాటు ఉచిత వసతి శిక్షణ అందచేస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి యల్.శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం ఈ నెల 28న నల్గొండ పట్టణంలో గల విశ్వదీప్ విద్యాపీట్ హై స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభ్యర్థుల డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 84650 35932, 9010895239 సంప్రదించాలన్నారు. గతంలో ఎస్సి స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారు అర్హులు కారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు కుల, ఆదాయ, టెన్త్ మెమో, డిగ్రీ, ఆధార్, పాస్‌ఫోటో ఫోటోతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరవ్వాలన్నారు.

### కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను

## అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైన శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళల కోసం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ గణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం లోని 6వ వార్డు తాడ్ బంద్ లో స్థానిక మిగతా 2లో..



# వైభవంగా నృసింహుని కల్యాణం



(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం సంగీత వాయిద్యాల మధ్యన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి జాతరను ఉద్దేశించి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం క్రమం తప్పకుండా నిర్వహించడం వివాహ అనంతరం ప్రత్యేకంగా హెూలీ నిర్వహించుకొని తదుపరి జాతర కొనసాగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాడ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవతు శంకర్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ తమ్మడబోయిన రామన్న, అంకపాక రాజు, ఎం.పీ.టీ.సీ గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

(మొదటిపేజీ తరువాయి..)

మహిళలు ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి క్రింద రెండు వందల యూనిట్స్ వరకు ఉచిత కరెంటు, ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలాంటివి మహిళల కోసం అమలుఅవుతున్నాయన్నారు. ప్రతి పేద వారికి ఆరు ప్రభుత్వ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని శ్రీ గణేష్ పేర్కొన్నారు. త్వరలో అర్హులైన వారందరికీ వారికి ఇందిరమ్మ ఇళ్లను కూడా అందజేస్తామని హామీచ్చారు. వంద రోజుల్లో పేద ప్రజల కోసం పథకాలు అమలు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మే 13న జరిగే లోక్ సభ ఎన్నికతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రతి ఒక్కరు రెండు ఓట్లు వేయాలని, ఆ రెండు ఓట్లు కూడా చేతి గుర్తుపై వేయాలని శ్రీ గణేష్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ బి బ్లాక్ ప్రెసిడెంట్ తుపాకి స్వరూప, మలక బేగం, ధనలక్ష్మి, సీతల్, అభిద్, ఖాజా, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఎన్నికల సామాగ్రి శిక్షణకర దీపికలను

# పరిశీలించిన నోడల్ అధికారులు

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చ్ 26:

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నుండి జిల్లాకు వచ్చి కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రి, శిక్షణ కరదీపికలను ఎన్నికల నోడల్ అధికారులు గోపాల్ నాయక్, కార్తీక్ కుమార్ లు మంగళవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి అమలుపరిచే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి పోలింగ్ కేంద్రం పిఓ వరకు అమలుపరచాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ అనుమతులు, నామినేషన్లు, యంసిసి, ఎం సి ఎం సి, ఇతర అంశాల వారీగా కరదీపికలను వారు పరిశీలించారు. ఓటరు అవగాహన, ఓటర్ మ్యాప్ ప్రదీపికలను మండలాలకు చేరవేత తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన అన్ని నిబంధనలను పాటిస్తూ జిల్లా కలెక్టర్, కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షణనుడల అధికారి గోపాల్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ యూసుఫ్, కలెక్టరేట్ సిబ్బంది నజీర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌ని కలిసిన ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ

(మొదటిపేజీ తరువాయి..)

గుర్తు రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం వనపర్తిలో కొనసాగడం వల్ల ఆనాటి తీపి గుర్తులు గుర్తుచేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తిరుమల మహేశ్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చాలా కాలం హైదరాబాద్ లో స్థిరపడి కొంతకాలం క్రితం తిరిగి వనపర్తిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించి నాణ్యమైన నిర్మాణాలతో ఇండిపెండెంట్ ఇండ్లు అపార్ట్మెంట్లు నిర్మించి సరసమైన ధరలకే ప్రజలకు విక్రయిస్తున్నారు. తన ప్రాంత ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై, నిర్మాణ రంగంపై అవగాహన కల్పిస్తూ ఔత్సాహికులకు తోడ్పాటునందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలను చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. దీంతో రేవంత్ రెడ్డి మహేష్ ను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా తిరుమల మహేష్ సిన్సియారిటీని గుర్తించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆయనను పార్టీలోకి ఆహ్వానించి తన సేవలను పార్టీకి ఉపయోగించుకునేందుకు గత కొన్ని రోజులుగా పార్టీ ముఖ్య నాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఆయన రాకను పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ వ్యతిరేకించక పోవడంతో రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షితో చర్చించి వారి సమక్షంలోనే పార్టీలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వివాదరహితుడిగా పేరున్న ఆయన సేవలను తప్పకుండా ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి భావిస్తున్నట్లు తన అనుచర వర్గాలంటున్నాయి.

## ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానించిన

# పెబ్బేరు ఆర్యవైశ్యులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు కు చెందిన ఆర్యవైశ్య సంఘం నేతలు మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆయనను మొదటిసారిగా క్యాంపు కార్యాలయానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సింగిల్ విండో

# సర్వసభ్య సమావేశం

- సిఈవో జగదీశ్వర్ రెడ్డి

పెద్దమందడి-నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఈవో జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి సంబంధిత డైరెక్టర్లు విధిగా హాజరు కావాలని కోరారు. 1 ఏప్రిల్2023 నుండి 30 సెప్టెంబర్ 2023 వరకు జమ అయిన నిధులు అలాగే ఖర్చులు ఆమోదించడంతోపాటు 1 ఏప్రిల్ 2024 నుండి 30 సెప్టెంబర్ 2024 వరకు అంచనా బడ్జెట్ ఆమోదించడంతో పాటు ఇతర అంశాలను అధ్యక్షుడి అనుమతితో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.



# ఆర్యవైశ్యుల అభివృద్దే నా ధ్యేయం

### రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ శ్యాంసుందర్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 26:**
తెలంగాణ రాష్ట్రంలో ఆర్య వైశ్య పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైల మల్లికార్జున స్వామి సత్ర చైర్మన్ ఎం శ్యాంసుందర్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డైరెక్టర్స్ శ్రీశైల సత్రానికి మీటింగ్ కు వెళ్లి వస్తు మన్ననూర్ లోని మృగవాని హొటల్ వద్ద విలేకరులతో మంగళవారం మాట్లాడడం జరిగింది. మృగ వాణి హొటల్ వద్ద ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు సంభూ వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ లు సాదరణ%శీ%గా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ...... రాష్ట్రంలో ఎక్కడైన బీద ఆర్యవైశు ్యలకు చిన్న ఆపద వచ్చిన విద్యతో పాటు ఆర్థిక పరిస్థితి బాగు లేక వెనుకబడిన వారికి వారి సామర్థ్యాన్ని బట్టి ఆర్థిక సాయం వడ్డీ లేని రుణం ఇప్పిస్తామన్నారు. అలాగే అమ్రాబాద్ మండలం మొల్క మామిడి గ్రామంలో షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిన బాధితుని ఇంటిని మరమ్మత్తుల కోసం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. కుల పరంగా ఎవరికి ఎన్ని ఇబ్బందులు వచ్చిన కుటుంబ కలహాలు నేటి వరకు ఎన్నో పరిష్కారం చేసినట్లు రామకృష్ణ తెలిపారు. సంఘం ఆర్యవైశ్యులను అన్ని విధాల ఆదుకుంటుందని వారు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2018 లో వైశ్య కార్పొరేషన్ ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వనందుకే ఓడిపోయినదని వారన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కాకమునుపే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య



కార్పొరేషన్ ప్రకటించం పట్ల వారు హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి అన్ని విధాలుగా ఆర్యవైశ్యులకు తోడుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఆర్యవైశ్యులు వారికున్న వ్యాపార సంబంధాలతో ఒక్కొక్క ఆర్యవైశ్యుడు తనకు అనుకూలంగా ఉన్న వారికి ఓటు వేయించే సత్తా ఉన్నదని సంబు వెంకటరమణ అన్నారు. పేరుకి అగ్రకులమైన ఆర్యవైశ్యులలో 40 శాతం మంది పేదరికంతో ఉన్నారన్నారు. అదేవిధంగా మిడిదొడ్డి శ్యాంసుందర్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి వచ్చే పథకాలలో పేదరికంలో ఉన్న ఆర్యవైశ్యులను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. చందాలు ఇయ్యాడంలో ఆర్థిక సహాయం చేయడంలో సత్రాలు నిర్మించడంలో దేవాలయాలు నిర్మించడంలో ఆర్యవైశ్యులు ధర్మకార్యాలకు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకులు సురేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారుల అవగాహన సదస్సు

### ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 26:** ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో గల ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మంగళవారం మండల పరిధిలోగల చిన్న బీరవల్లి గ్రామంలో నాభార్డ్ వారి ఆర్థిక సహాయం తో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ క్రింద అంశాల గురించి బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ వివరించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ మొబైల్ బ్యాంకింగ్ ద్వారా నగదు రహిత లావాదేవీలు నిర్వహించడం వలన అనేక ప్రయోజనాలు పొందవచ్చునని, బ్యాంకు వారు అందించు రూపే ఎ టి ఎం కార్డు ద్వారా జరుగు లావాదేవీలు వలన పొందే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన భీమా, పెన్షన్ పాలసీల గురించి, ఒక వ్యక్తికి ఒకటి కంటే, ఎక్కువ ఖాతాలు ఉన్నచో, ఒక ఖాతా కి ఫోన్ నెంబర్ లింక్ చేసి, మిగతా పొదుపు ఖాతాలను ముగించుట, పొందు ప్రయోజనాల గురించి, గ్రామాల్లో బ్యాంకు మిత్ర చేయు సేవలు, వాటిని ఉపయోగించుకుంటే సమయము, రవాణా ఖర్చులు మిగిలినవని, చిన్న మొత్తంలో పొదుపు చేయటం వలన, భావి జీవితంలో ఉపయోగపడిందని, బ్యాంకులో అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు వ్యవసాయ అనుబంధ, విద్యా, వ్యాపార తానఖా, గృహ నిర్మాణం, బంగారు వస్తువులను తాకట్టు, స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి) ప్రభుత్వ రాయితీ రుణాలు బ్యాంకు నుండి తీసుకుని, సక్రమంగా ఉపయోగించుకొని సకాలంలో చెల్లించుట వలన పొందు ప్రయోజనాల గురించి, బ్యాంకులో అందుబాటులో గల సేవలు ఎన్ ఐ ఎఫ్ టి/ ఆర్ టి జి ఎస్ వాటిని ఉపయోగించటం వలన పొందు ప్రయోజనాలు, ఎస్బిఐ లైఫ్, యాక్సిడెంటల్, హెల్త్, క్రాప్ ఇన్సూరెన్స్ గురించి వాటిలో చేరటం వలన ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఖమ్మం ఎఫ్ ఎల్ సి డి.మోహన్ రావు, బ్యాంకు మిత్ర లు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, గ్రామ దీపిక లు రమాదేవి, ప్రమీల, వసంత , ఖాతాదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నేడు చలివేంద్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శెట్టిపొగు (అంబేద్కర్) నాగరాజు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మార్చి 26:** చింతకాని మండల కేంద్రంలోని అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు 27-03-2024 చలివేంద్ర ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.మండల ఆఫీస్ కి ఆఫీసుకు ఎంతోమంది ప్రజలు వస్తూ ఉంటారు వారిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు...

## అవిరెండ్ల పుల్లయ్యకు నివాళులర్పించిన నల్గొండ డి.సి.సి

**శెట్టిపాలెం (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 26 :** వేములపల్లి మండల కేంద్రంలో గల చిట్టి పాలెం గ్రామంలో అవిరెండ్ల పుల్లయ్య మృతి చెందగా వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన నల్లగొండ జిల్లా డి.సి.సి ప్రెసిడెంట్ కేతావత్ శంకర్ నాయక్, టీపీసీసీ మెంబర్ చిరుమరి కృష్ణయ్య, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి మరియు తదితరులు కలరు.



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మూడవ వార్డులో గల తాయిబా మజీద్ లో మంగళవారం ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు సంఘీభావం ప్రకటించి టోపీ ధరించి నమాజ్ చేశారు. అనంతరం వారికి పండ్లు తదితర బలవర్ధక ఆహారం అందజేశారు.

## శ్రీ ఇంటూరి చిన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన గణపారపు మురళి ముదిరాజ్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 26:** జగ్గయ్య పేట వైసీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఇంటూరి చిన్న నీ మర్యాద పూర్వకంగా కలిసి గత సంవత్సరం నుండి పేద ప్రజలకి అన్నదానం చేస్తున్న సందర్భంగా చిన్న కి సన్మానం చేయడం జరిగింది.పలు అంశాల పై చర్చించిన వైఎస్ఆర్సిపి ఖమ్మం జిల్లా యువజన విభాగం నాయకులు గణపారపు మురళి ముదిరాజ్.

# లారీని ఢీకొన్న బైక్

## వ్యక్తికి తీవ్ర గాయాలు

### మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 26:** లారీ బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వైరా మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన వ్యక్తి బంకా చందు (25) స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బంకా చందు అనే వ్యక్తి తన స్వగ్రామం గొల్లపూడి గ్రామం నుండి వస్తుండగా బోనకల్ మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ దగ్గర వే బ్రిడ్జి సమీపంలో రాగానే వైరా నుండి వస్తున్న లారీని ఓవర్ టాక్ చేయబోయి జగ్గయ్యపేట నుండి వస్తున్న లారీని ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించారు.వారు వెంటనే అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి బాధితుడిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని స్థానికులను వివరాలను తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# సుందరయ్య మెమోరియల్ గా జీనియస్ - 4

పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

ఏప్రిల్ 20 వరకు ఎంట్రీలకు అవకాశం

రు.10వేలకు పైగా నగదు బహుమతి






**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 26:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మెమోరియల్ గా జీనియస్ 4 ను నిర్వహిస్తున్నట్లు పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం బోనకల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రోగ్రాం వివరాలను ప్రకటించారు. జీనియస్ 4 లో 6 భాగాలు 10 రౌండ్లు ఉంటాయి. 100 మార్కులకు జరిగే ఈ ట్యాలెంట్ ప్రోగ్రాంలో పాల్గొనదలచినవారు ఏప్రిల్ 20 లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలి. విద్యార్హత, వయసుతో సంబంధం లేకుండా జీనియస్ 4 లో పాల్గొనేందుకు తెలుగువారందరూ అర్హులే. 100 రూపాయల ఎంట్రీ ఫీజు, పేరు, ఊరు, ఫోటో, వాట్సాప్ నంబరు, ఎవరి ద్వారా ఎంట్రీ అవుతున్నారు అనే వివరాలతో 9866925937 కు వాట్సాప్ చేసుకోవడం ద్వారా ఎంట్రీ పొందాలి. ఎంట్రీ అయినవారికి కోడ్ నెంబరు ఇస్తారు. వీరందరినీ జీనియస్ 4 వాట్సాప్ గ్రూపులో జత చేసి ఎప్పటికపుడు వివరాలను తెలియజేస్తారు. జీనియస్ 4 కు సంబంధించిన ప్రశ్నలు-జబాబులతో పాటు ఇతర అన్ని విషయాలు ఓపెన్ బుక్ విధానంలో ఉంటాయి. వీటన్నింటినీ వీడియోల రూపంలో వాట్సాప్ గ్రూపు ద్వారా ముందుగానే అందజేస్తారు. 1. జీనియస్ లను వెలికి తీద్దాం 2. మానవసేవే మాధవసేవ 3. యూ ఆర్ ది రైటర్ 4. మనం మారగలం 5. యూ ఆర్ ది స్పీకర్ 6.పోరాడితే పోయేదేమీలేదు అజ్ఞానం తప్ప 7.తొందరపడకు సుందరవదనా 8.చిత్రం భళారే విచిత్రం 9.సినిమా చూపిస్త మామ 10. మీరైతే ఏం చేస్తారు? అనే 10 రౌండ్ల ద్వారా అభ్యర్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలి. నిబంధనలమేరకు టాప్ 10 గా నిలచినవారికి పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున అందించే రు.10వేలతో పాటు అభ్యర్థులు సేకరించి జమచేసే ఫండ్ కలిపిన మొత్తాన్ని వారి మార్కుల ఆధారంగా ప్రైజ్ మనీగా పంపిణీ చేస్తారు. ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగే బహిరంగ సభలో ప్రైజ్ మనీతో పాటు అభినందనపత్రాలను అందిస్తారు. సుందరయ్య అభిమానుల ఆర్థిక, హార్దిక సహకారంతో జీనియస్ 4 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు పల్లెప్రపంచం ఫౌండేషన్ బాధ్యులు కొండేటి అప్పారావు (9492713201)కు కాల్ చేసి తెలుసుకోవచ్చు. ఈ సమావేశంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయనపల్లి అంజయ్య, బాధ్యులు కొండేటి అప్పారావు, కొండేటి ప్రవీణ్, బోయనపల్లి సురేష్, రచ్చ మధు, మార్కపుడి బ్రహ్మంలు పాల్గొన్నారు.

# పెంచిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ మార్చి 26 :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజును వెంటనే తగ్గించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు డిమాండ్ చేశారు పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం స్థానిక అచ్చంపేట మండలం చెంచు పలుగుతండ లో డివైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా . డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు మాట్లాడుతూ... అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు పెంచితే నిరుద్యోగులు ఎక్కడి నుంచి తెచ్చి కడతారని ప్రశ్నించారు గతంలో టెట్ ఎన్ని పేపర్లు రాసిన 300 ఫీజు మాత్రమే ఉండేదని ఇప్పుడు ఏకంగా ఒక్కొక్క పేపర్ కు 1000 రూపాయలు చొప్పున రెండు పేపర్లకు 2000 రూపాయలకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ వైఫల్యం వల్ల అనేకమంది విద్యార్థులు, నిరుద్యోగులు తమ విలువైనటువంటి సమయాన్ని గ్రంథాలయాలకే వెచ్చించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని అన్నారు కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులు తమకు ఉన్న కొద్ది పాటి ఇల్లు, పొలాలు, స్థలాలు ఆస్తులు తాకట్టుపెట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారని,ప్రభుత్వం సకాలంలో పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల తమ విలువైన జీవితాన్ని, ఆదాయాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజులు తగ్గించాల్సింది పోయి ఏకంగా భారీ మొత్తంలో పెంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఒకవైపు ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వలసలు వెళుతున్నారని కరువుతో పేద ప్రజానీకం అల్లాడుతున్నారని ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో ప్రభుత్వమే ఫీజులు భరించవలసింది పోయి నిరుద్యోగ అభ్యర్థులను దోచుకోవడం సరైంది కాదన్నారు, ఉపాధ్యాయ అర్హత పరీక్షను కూడా నిర్ణయించిన సమయానికే నిర్వహించాలని గత ప్రభుత్వంలో లాగా వాయిదాలు వేసే ధోరణిని కొనసాగించవద్దని కోరారు పెంచిన ఫీజులు తగ్గించకపోతే నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల నాయకులు మల్లేష్ చౌటపల్లి తండా డివైఎఫ్ఐ.గ్రామ అధ్యక్షుడు మల్లేష్ గ్రామ కార్యదర్శి రామకృష్ణ ఉపాధ్యక్షుడు అశోక్ సహకార దర్శి వినోద్ రామ్ సింగ్ చరణ్ పర్వతాలు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నార.

# మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు







**- రూ. 16 లక్షల 9 వేల 351 హుండీ ఆదాయం**

**- 16 వందల 50 గ్రాముల వెండి మిశ్రమం**

**- హాజరైన దేవాదాయ శాఖ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 26:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి అంజనేయ స్వామి హుండీ లెక్కింపు మంగళవారం చేపట్టారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరి హాజరయ్యారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఈవో రంగాచారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. 90 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 16 లక్షల 9 వేల 351 వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అదేవిధంగా 16 వందల 50 గ్రాముల వెండి మిశ్రమం వచ్చిందన్నారు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల నిఘానేత్రంలో ఉండి లెక్కింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జూనియర్ అసిస్టెంట్ జైపాల్ రెడ్డి, పదర తాసిల్దార్ రా%శీ%కోటి, పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్, ఆలయ కమిటీ సిబ్బంది విఙ్ఞేశ్వర్ రెడ్డి, నాగరాజు, జంగయ్య, అర్చకులు వీరయ్య శాస్త్రి, రవిశర్మ, గ్రామస్తులు రాములు నాయక్, నారాయణరెడ్డి, హరినాయక్, పదరా ఏపీజీబి బ్యాంక్ మేనేజర్, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్.




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. మంగళవారం లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో అసెంబ్లీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏకు 400 సీట్లు రానున్నాయని జోస్యం చెప్పారు. ఇందులో భాగంగానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి స్థానాన్ని కూడా గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే దేవరకొండ గద్వాల రైల్వే లైన్ సాధిస్తానని వనపర్తి పట్టణం మీదుగా జాతీయ రహదారి వెంట ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. భరత్ ప్రసాద్ తండ్రి ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ శాసనసభ్యుడిగా మంత్రిగా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నో పదవులు అనుభవిస్తూ ఎక్కడ ఒక్కరి దగ్గర కూడా చేయి చాచలేదని అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజాసేవ చేశానని నరేంద్ర మోడీ సారథ్యంలో తనయుడు భరత్ ప్రసాద్ కు అవకాశం కల్పించి దీవించాలని కోరారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్కసారి కూడా సక్రమంగా నెరవేర్చలేదని విమర్శించారు. హోలీ రోజున హైదరాబాదులో బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు అకారణంగా దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేసిందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి మంగ్యా నాయక్ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఏ రాజ వర్ధన్ రెడ్డి మున్నూరు రవీందర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి శ్రీశైలం జ్యోతి రమణ అక్కల రామన్ గౌడ్ మాధవరెడ్డి కుమారస్వామి సీతారాములు వెంకటేశ్వర్ రెడ్డి సుమిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.